క్లుప్తంగా

గణిత మేధావికి నివాళి



అంకెల ఆకారంలో కూర్చున్న విద్యార్థులు

సారవకోట: మండలంలోని అవలింగి జేబీటీ పాఠశాల విద్యార్థులు బుధవారం 137 ఆకారంలో కూర్చున్నారు. గురువారం గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ 137వ జయంతి, గణిత దినోత్సవం పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. పాఠశాల డైరెక్టర్ మోహనగాంధీ, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలు



కేక్ కట్ చేసి వృద్ధులకు తినిపిస్తున్న ప్రభాకరరావు, తదితరులు

నరసన్నపేట: మండలంలోని గొట్టిపల్లి వృద్ధాశ్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ముందస్తుగా బుధవారం వేడుకలు నిర్వహించారు. శిష్టకరణ సంఘంలోని వైఎస్సార్‌సీపీ అభిమానుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శిష్టకరణ కార్పొరేషన్ డైరెక్టర్ సదాశివుని కృష్ణ, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు, విశ్రాంత తహసీల్దార్ ఎస్.ప్రభాకరరావు కేక్ కట్ చేసి వృద్ధులకు పంపిణీ చేశారు. మరో 30 ఏళ్ల జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా ఉండాలని వృద్ధులు ఆకాంక్షించారు. రిటైర్డ్ ఉద్యోగులు ఆర్.వైకుంఠరావు, యు.జగన్నాథరావు, తాలాభక్తుల హరికుమార్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ షేక్ సాబ్జీకి నివాళి



షేక్ సాబ్జీ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న యూటీఎఫ్ ప్రతినిధులు

హిరమండలం: విద్యారంగంలోని సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ చేసిన సేవలు మరువలేనివని హిరమండలం యూటీఎఫ్ శాఖ ప్రతినిధులు అన్నారు. బుధవారం షేక్ సాబ్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఎస్ రద్దుకు పోరాటం చేసిన అలుపెరగని యోధుడు సాబ్జీ అని కొనియాడారు.

భూముల రీసర్వేతో మేలు



మాట్లాడుతున్న సర్పంచ్ వాణీశ్రీ

ఆమదాలవలస రూరల్: భూములు రీసర్వే నిర్వహించడం వల్ల రైతులకు మేలు జరుగుతుందని తొగరాం సర్పంచ్ తమ్మినేని వాణీశ్రీ అన్నారు. మండలంలోని తొగరాం గ్రామ సచివాలయంలో సమగ్ర భూసర్వేకు సంబంధించి బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకం.. భూ సమస్యలు ఉన్న రైతులకు ఎంతో ఉపయోగకరంగా మారుతుందన్నారు. తొగరాం గ్రామంలో జరిగే భూసర్వేకు రైతులంతా సహకరించాలని తెలిపారు. తప్పుడు రికార్డుల ఆధారంగా భూతగాదాలు వస్తున్నాయని, ఇలాంటి వాటికి విముక్తి కలిగించేందుకు రీసర్వే ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

వినియోగదారుల్లో చైతన్యం అవసరం



వినియోగదారుల హక్కులపై ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

హిరమండలం: వస్తువుల క్రయవిక్రయాల్లో జాగ్రత్తలు తప్పనిసరి అని మండల వినియోగదారుల హక్కుల సంఘం అధ్యక్షుడు ఏవీ సురేష్ అన్నారు. వినియోగదారుల చట్టం వారోత్సవాల సందర్భంగా అవలంగి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ వస్తువుల క్రయవిక్రయాల్లో మోసాలు జరుగుతాయని, నాణ్యతోపాటు తుకంలో సైతం మోసానికి పాల్పడే వారు ఉంటారన్నారు. అటువంటి సమయంలో వినియోగదారుల హక్కుల చట్టం ద్వారా రక్షణ పొందవచ్చన్నారు. ఏ వస్తువు కొనుగోలు చేసినా తప్పకుండా రసీదు తీసుకోవాలన్నారు. హెచ్ఎం గొల్లవాడు, జి.రమేష్, ఎల్.మాధవరావు, రామేశ్వరి డిగ్రీ కాలేజీ ఏఓ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే సీఎం జగన్ లక్ష్యం



ఆమదాలవలస రూరల్: కొత్తరోడ్డులో సంక్షేమ పథకాలను వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం



నరసన్నపేట: సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను లబ్ధిదారులకు అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

- శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన

ఆమదాలవలస రూరల్: ప్రజాసంక్షేమమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలో అక్కివరం గ్రామ పంచాయతీ పరిధిలోని మహసాహెబ్‌పేట, కొత్తరోడ్డు గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల తీరును వివరిస్తూ, ప్రభుత్వం ద్వారా జరిగిన లబ్ధిని తెలియజేసే కరపత్రాలను పంపిణీ చేశారు. గడిచిన నాలుగేన్నరేళ్ల పాలనలో జగనన్న గ్రామాలను ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ఇంటి వద్దకే సచివాలయ పాలన తీసుకువచ్చి పథకాలను అందజేస్తున్న ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయానికి ఈ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ప్రజా సంక్షేమమే అజెండాగా పరిపాలన సాగిస్తున్న ప్రభుత్వానికి రానున్న రోజుల్లోనూ ఆదరించాలని కోరారు. దొంగ మ్యానిఫెస్టోలతో ప్రజలను మభ్యపెట్టడానికి టీడీపీ నాయకులు వస్తారని, వారి మాయమాటలను నమ్మవద్దన్నారు. గడిచిన టీడీపీ పాలనలో ప్రజలకు, గ్రామాలకు ఏం చేశారో నిలదీయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గురుగుబెల్లి జయ, ఎంపీటీసీ తాండ్ర లక్ష్మి, పార్టీ నాయకులు గురుగుబెల్లి నీలారావు, తాండ్ర గోవిందరావు, గురుగుబెల్లి నవీన్, పైడి వెంకటరమణ, తాండ్ర రామారావు, మోహన్, తేజేశ్వరరావు, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, బెండి జయరాం, ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు, ఏఓ మెట్ట మోహనరావు, ఎలక్ట్రికల్ రూరల్ ఏఈ బి.రవికుమార్, ఏపీఎం పైడి కూర్మారావు, ఏపీఓ లక్ష్మీనరసమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ కె.చంద్రమౌళి, ఎలక్ట్రికల్ రూరల్ ఏఈ బి.రవికుమార్, ఏపీఎం కూర్మారావు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటింటికీ సంక్షేమ పథకాలు..

నరసన్నపేట: అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మండలంలోని చిక్కాలవలస సచివాలయ పరిధిలోని సుందరాపురంలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి పేదల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్నారని గుర్తు చేశారు. ప్రతి ఇంటికీ లక్షల్లో డీబీటీ పద్ధతిలో నగదు జమచేయడం జరిగిందన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. సుందరాపురం, సుందరాపురం కాలనీల్లో మురుగు నీటి కాలువలు నిర్మించాలని, పక్కా ఇళ్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను మహిళలు కోరారు. సమస్యలు పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను సుందరాపురం వైఎస్సార్‌సీపీ నాయకులు సడగాన రవి, సడగాన సింహాచలం తదితరులు ఘన స్వాగతం పలికారు. ఎంపీడీఓ బి.మధుసూదనరావు, పోలాకి జెడ్పీటీసీ, వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జోనల్ కార్యదర్శి ధర్మాన కృష్ణచైతన్య, ఎంపీపీ ఆరంగి మురళి, రాజాపు అప్పన్న, సురంగి నర్సింగరావు, పోలాకి నర్సింహమూర్తి, బొబ్బాది ఈశ్వరరావు, మొయ్యి లక్ష్మునాయుడు, కింతలి చలపతిరావు, కనపల అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

క్విజ్ పోటీల్లో ప్రతిభ



బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

సారవకోట: మండలంలోని బుడితి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎచ్చెర్ల వెంకటేశ్వర కళాశాలలో భారతీయ విజ్ఞాన మండలి, ఆప్‌కాస్ట్ వారు బుధవారం నిర్వహించిన కౌశల్ 2023 క్విజ్ పోటీలలో విజేతగా నిలిచారు. పాఠశాలకు చెందిన కావ్య, గురు చరణ్, మధుశ్రీ తమ ప్రతిభ కనబర్చి కౌశల్ 2023 రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీలకు ఎంపికైనట్లు ఉపాధ్యాయులు ఉమేష్, ఉషారాణి తెలిపారు.

రహదారి పరిశుభ్రం



లక్ష్మీ టాకీస్ వద్ద పరిశుభ్రంగా కనిపిస్తున్న మెయిన్ రోడ్డు

నరసన్నపేట: నరసన్నపేట మెయిన్ రోడ్డులో దుమ్ము, ధూళి తొలగింపునకు పంచాయతీ పారిశుద్ధ కార్మికులు ప్రత్యేక చర్య లు తీసుకున్నారు. రోడ్డుపై పేరుకుపోయిన చెత్తతో వాహనచోదకులు, ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నట్లు ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ గుర్తించారు. రోడ్లపై ఉన్న ధూళిను తొలగించాలని సర్పంచ్ బూరల్లి శంకర్, ఈఓ చిన్నారావుకు సూచించారు. వెంటనే స్పందించిన పంచాయతీ అధికారులు మెయిన్ రోడ్డుపై ఉన్న ధూళిని తొలగించారు. దీంతో వాహనచోదకులు, ప్రయాణికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

సీఎం జగన్‌తోనే సుపరిపాలన



పొందూరు: వీఆర్‌గూడెంలో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న స్పీకర్ తమ్మినేని సీతారాం



నరసన్నపేట: కామేశ్వరిపేటలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



మెళియాపుట్టి: వెంకటాపురంలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సుపరిపాలన సాధ్యమని స్పీకర్ తమ్మినేని సీతారాం, పలువురు ప్రజాప్రతినిధులు అన్నారు. టీడీపీ అరాచకాలను అడ్డుకోవాలంటే మళ్లీ జగనే సీఎం కావాలన్నారు. సచివాలయాల పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించారు. వైఎస్సార్‌సీపీ జెండాలను ఆవిష్కరించారు. అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్

జల్ జీవన్ మిషన్ పనులు వేగవంతం చేయాలి



అధికారులతో సమీక్షిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస: జల్ జీవన్ మిషన్ పనులు వేగవంతం చేయాలని ఏపీ శాసన సభాపతి తమినేని సీతారాం అధికారులకు ఆదేశించారు. మంగళవారం రాత్రి తన నివాసంలో జల్ జీవన్ మిషన్ పనులపై సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆమదాలవలస, పొందూరు, బూర్జ, సరుబుజ్జిలి, ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు కల్పనే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో జల్ జీవన్ పనులు జరుగుతున్న తీరుపై అధికారుల పర్యవేక్షించాలన్నా. ఇప్పటివరకు ప్రారంభించిన పనులు ఎప్పటికీ పూర్తి చేస్తారో స్పష్టత ఇవ్వాలన్నారు. ప్రత్యేకంగా ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో ఇంటింటి కుళాయిల ద్వారా తాగునీటి కల్పనకు చర్యలు చేపట్టామన్నారు. ఇందుకోసం ఏఐబీపీ సంస్థ ఆర్థిక సహకారంతో పనుల ప్రారంభించకపోవడం ఏంటని అధికారులను ప్రశ్నించారు. పొందూరు మండలానికి నాగావళి నది నుంచి నీటిని లిఫ్ట్ చేసి, శుద్ధి చేసిన జలాన్ని ప్రతి ఇంటికీ అందించడమే జల్ జీవన్ మిషన్ ప్రధాన ఉద్దేశమన్నారు. ఈ సమావేశంలో ఎస్ఈ టి.శ్రీనివాసప్రసాద్, డీఈ లలితకుమారి, నాలుగు మండలాల ఏఈలు పాల్గొన్నారు.

చోరీలపై అప్రమత్తం



సూచనలిస్తున్న సీఐ, ఎస్ఐలు

హిరమండలం: గ్రామాల్లో చోరీలు, అవాంఛనీయ ఘటనలు జరుగకుండా జాగృతి కమిటీలు సమర్థవంతంగా పనిచేయాలని కొత్తూరు సీఐ వేణుగోపాలరావు, ఎస్ఐ జి.నారాయణస్వామి అన్నారు. ఉన్నతధికారుల ఆదేశాల మేరకు జాగృతి కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ ప్రతినిధులతో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఆలయాల్లో వరసుగా దొంగతనాలు జరుగుతన్నాయని, గ్రామాల్లో దొంగతనాలు పెరిగే అవకాశముందన్నారు. అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. సంక్రాంతి పేరు చెప్పి జూదం, కోడి పందేలు పెరిగే అవకాశం ఉందన్నారు. స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్

జలుమూరు: కరవంజ మోడల్ స్కూల్‌లో జుత్తు కృష్ణారావు మెమోరియల్ మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ పదో తరగతి విద్యార్థులకు గురువారం నిర్వహించనున్నామని సర్పంచ్ జుత్తు నేతాజీ బుధవారం తెలిపారు. విద్యార్థులు తమ పేర్లు ఉదయం 9 నుంచి 10 గంటలకు వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ప్రిన్సిపాల్ డి.గణేష్ పట్నాయక్ తెలిపారు. పరీక్ష 12 గంటల నుంచి ఉంటుందన్నారు. పూర్తి వివరాలుకు ఫోన్ 80742 86310, 98855 74143 నంబర్లను సంప్రదించాలని కోరారు.

నేడు రక్తదాన శిబిరం

ఆమదాలవలస: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆమదాలవలస పట్టణంలోని స్పీకర్ క్యాంప్ కార్యాలయం వద్ద తమ్మినేని ఇందువతమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆ సంస్థ చైర్మన్ తమ్మినేని వాణీ సీతారాం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని సీఎం జగన్‌పైన తమ అభిమానాన్ని చాటాలని పిలుపునిచ్చారు. న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంక్ వారు వచ్చి రక్తాన్ని స్వీకరిస్తారన్నారు.

క్రిస్మస్ సందడి



సరుబుజ్జిలి: యరగాం చర్చిలో గేయాలు ఆలపిస్తున్న క్రైస్తవ ఆరాధకులు



నరసన్నపేట: కేక్ కట్ చేసిన వైద్యులు, సిబ్బంది



పాతపట్నం: డ్యాన్స్ చేస్తున్న చిన్నారులు

నరసన్నపేట: స్థానిక వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో మేరీ క్రిస్మస్ వేడుకలు బుధవారం నిర్వహించారు. కేక్‌ను ప్రధాన వైద్యులు జయశ్రీ కట్ చేశారు. సిబ్బందికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. వైద్యులు చంద్రమౌళి, డోలీ శరణ్య, ప్రసాదరావు, నర్సింగ్ సూపరింటెండెంట్ శాంతికుమారి పాణిగ్రహి, అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ ఏపీవీ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

యరగాంలో..

సరుబుజ్జిలి: మండలంలోని యరగాం చర్చిలో బుధవారం క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. జిల్లా క్రైస్తవ మ్యారేజ్ రిజిస్ట్రార్ ప్రత్తిపాటి ప్రసాదరావు, పాస్టర్లు ప్రభుకుమార్, అశీర్‌కుమార్, పలువురు ఆరాధకులు పాల్గొన్నారు.

పాతపట్నంలో..

పాతపట్నం: స్థానిక రాళ్ల క్వారీ వీధిలో ఉన్న జేసీపీఈఎం చర్చిలో బుధవారం రాత్రి మినీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాస్టర్ ప్రసాదరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. చిన్నారులు డ్యాన్స్‌లు చేశారు.

సీఎం పుట్టినరోజు వేడుకలు విజయవంతం చేయాలి

పాతపట్నం:

నియోజకవర్గ కేంద్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు గురువారం నిర్వహించనున్నామని పీఏసీఎస్ అధ్యక్షుడు ఎం.శ్యామ్‌సుందరావు, పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.ప్రదీప్, ఏఎంసీ అధ్యక్షుడు కె.అర్జునుడు కోరారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో ఉదయం 8 గంటలకు పాతపట్నంలోని నీలమణిదుర్గ ఆలయంలో సీఎం జగన్ పేరుతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని, పాతపట్నం పంచాయతీ కార్యాలయం వద్ద కేక్ కట్ చేస్తామన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని కోరారు. మండల సచివాలయ కన్వీనర్ వై.సూర్యం, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు జి.అప్పన్న, నాయకులు పి.మోహన్, నేతాజీ, చంద్రయ్య, సుధా, బోగిరాజు, గోపి పాల్గొన్నారు.

అన్ని గ్రామాల్లోనూ..

ఎల్.ఎన్.పేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను అన్ని గ్రామాల్లోనూ నిర్వహించాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పెనుమజ్జి విష్ణుమూర్తి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. గురువారం సాయంత్రం 4 గంటలకు మండలంలోని లక్ష్మీనర్సుపేట గ్రామంలో జరిగే జగనన్న పుట్టినరోజు వేడుకల్లో పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా సేవా కార్యక్రమాలను చేపట్టాలన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరుకావాలని కోరారు.

నేడు సీఎం పుట్టినరోజు వేడుకలు

నరసన్నపేట: నియోజకవర్గ కేంద్రం నరసన్నపేటలో సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డి పుట్టిన రోజు వేడుకలు గురువారం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు బుధవరాం తెలిపారు. 9 గంటలకు పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ కేక్ కట్ చేస్తారన్నారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు. సారవకోటలో నిర్వహించనున్న మెగా రక్తదాన శిబిరంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

గిరిపుత్రుల మధ్య..

మెళియాపుట్టి: మండలంలోని ముకుందాపురం గిరిజన గ్రామంలోముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు గురువారం నిర్వహించనున్నారు. ఈ మేరకు జెడ్పీటీసీ గూడ ఎండయ్య, ఎంపీపీ రాణా ఈశ్వరమ్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిపుత్రుల సంప్రదాయాల మధ్య ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ముఖ్యఅతిథిగా పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి పాల్గొంటారన్నారు. మండలంలోని నలుమూలల నుంచి ప్రజలు హాజరుకావాలని కోరారు.

కొత్తూరులో..

కొత్తూరు: ఈ నెల 21వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని మండల సచివాలయ కన్వీనర్ గండివలస ఆనందరావు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్తూరు మండల కేంద్రంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలను వేయటంతోపాటు కేక్ కట్ చేస్తామన్నారు. ధూళి అప్పన్న, ఎల్.తిరుపతిరావు, పంకజ దాస్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కార్లతో భారీ ర్యాలీ



ఎల్.ఎన్.పేట: ర్యాలీ నిర్వహిస్తున్న తులసీవరప్రసాద్

ఎల్.ఎన్.పేట/కొత్తూరు: ఈ నెల 21వ తేదీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో భాగంగా కొత్తూరు వైస్ ఎంపీపీ, వైఎస్సార్‌సీపీ జిల్లా కోశాధికారి లోతుగెడ్డ తలుసీ వరప్రసాద్ కార్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. బుధవారం కొత్తూరు మండల కేంద్రంలో ప్రారంభించిన ర్యాలీని పాతపట్నం, మెళియాపుట్టి, హిరమండలం, ఎల్.ఎన్.పేట, కొత్తూరు మండలాల్లో కొనసాగించారు. పార్టీ నాయకులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.